medinova
diagnostic services limited
enabling diagnosis. ensuring health
A Unit of Vijaya Diagnostic Centre – Hyderabad
CIN:L85110TG1993PLC015481

**November 04, 2025**

To
The Corporate Relations Department,
**BSE Limited**,
Company Code No. **526301**

Dear Sir/Madam,

**Sub: Copies of newspaper advertisement regarding unaudited financial results for the second quarter and half year ended September 30, 2025.**

Pursuant to Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are enclosing herewith copies of the newspaper advertisements published in Financial Express (English) and Nava Telangana (Telugu) relating to the unaudited financial results (Standalone and Consolidated) of the Company for the second quarter and half year ended September 30, 2025.

Kindly take this information on records.

Thanking you,

Yours faithfully
For **Medinova Diagnostic Services Limited**

HANSRAJ SINGH
Digitally signed by HANSRAJ SINGH
Date: 2025.11.04 09:54:37 +05'30'

**Hansraj Singh**
**Company Secretary & Compliance Officer**
**M. No. F11438**

Encl.: as above

# హెల్త్ కార్డు ఉత్తర్వులు ఇవ్వాలి

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలి..సీఎస్‌కు టీజీఇజేఏసీ వినతి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలనీ, హెల్త్ కార్డు ఉత్తర్వులు ఇవ్వాలని టీజీఇజేఏసీ కోరింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును కలిసి వినతిపత్రం సమర్పించారు. 317 జీవోలో భాగంగా ఇచ్చిన 243 ఉత్తర్వుల అమలులో ఇంకా మిగిలిన స్పౌజ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలనీ, 244 మ్యూచ్వల్స్‌లో వివిధ కారణాల చేత ఆగిన వారికి కూడా అవకాశం ఇవ్వాలనీ, సాధారణ అంతర్ జిల్లా భార్యభర్తల బదిలీలు జరుపుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అవకాశం ఇవ్వాలనీ వారు కోరారు. 190 ఉత్తర్వుల్లో రిటైన్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, క్యాడర్ మారిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్కూల్ ఎడ్యుకేషన్‌లో 190 ఉత్తర్వులు అమలు చేయడంలో 25 జీఓ ( రేషనలైజేషన్ ) ఉత్తర్వులు అమలు చేస్తున్నందున ఖాళీలు చూపెట్టడం లేదనీ, దీనిపై ఒకసారి సమీక్షించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీపీవో, వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలనీ, ముఖ్యంగా జీపీవో జీతభత్యాల విషయంలో జాప్యం నివారించేందుకు వీలుగా క్యాడర్ స్ట్రెంత్, హెడ్ ఆఫ్ అకౌంట్ నిర్ణయం చేసి ఆర్థిక శాఖ ద్వారా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎస్ మాట్లాడుతూ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నింటిని పరిశీలిస్తానని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పుల్గం దామోదర్ రెడ్డి, ముజీబ్ హుస్సేన్, ఎ. సత్యనారాయణ, బి.శ్యామ్ , గోల్కొండ సతీష్ , శ్రీరామ్ రెడ్డి, గండూరి వెంకట్, నిరంజన్ రెడ్డి, షౌకత్ హుస్సేన్, శ్రీకాంత్, సుజాత తదితరులున్నారు.

# వీవీజీఎఫ్ సదస్సుకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

నెదర్లాండ్‌కు చెందిన అంతర్జాతీయ స్థాయి మహిళా నాయకత్వ వేదిక "వైటల్ వాయిసెస్ గ్లోబల్ ఫెలోషిప్" సదస్సుకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు ఆహ్వానం అందింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా నాయకత్వం, సామాజిక మార్పు, ప్రజా సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న నాయకులను ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, సంక్షేమం కోసం సీతక్క చేసిన కృషిని గుర్తిస్తూ నిర్వాహకులు ఈ గౌరవాన్ని అందించారు. ఈ నేపథ్యంలో ఆమె ఆదివారం నెదర్లాండ్స్‌కు చేరుకున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ అభివృద్ధి చర్యలను అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు.

**ప్రపంచ కప్ గెలుపు దేశానికి గర్వకారణం**

భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకోవడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. దేశానికి అపూర్వమైన గౌరవాన్ని తెచ్చిన టీం ఇండియాకు ఆమె అభినందనలు తెలిపారు. "భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకోవడం దేశానికి గర్వకారణం. క్రీడల ప్రపంచంలో మహిళలు ప్రతిభా ప్రదర్శనతో కొత్త చరిత్ర సృష్టించారు. ఈ విజయం ప్రతి అమ్మాయి, ప్రతి మహిళలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది" అని పేర్కొన్నారు.


**VIMTA LABS LIMITED**
CIN: L24110TG1990PLC011977
Registered Office: 142, IDA Phase II, Cherlapally, Hyderabad – 500051, Telangana, India
Tel:- +91 40 2726 4141; Fax: +91 40 2726 3657
E-Mail: mdoffice@vimta.com, Website: www.vimta.com
Vimta – Driven by Quality. Inspired by Science.

**30 సెప్టెంబర్ 2025తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు**

(సెబి(ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క 33 మరియు 47 రెగ్యులేషన్‌కు అనుగుణంగా)

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, 2025 నవంబర్ 03న జరిగిన తమ బోర్డు సమావేశంలో ఆడిట్ కమిటీ సిఫార్సులపై 30 సెప్టెంబర్ 2025తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలను ఆమోదించినారు.

పరిమిత సమీక్షా నివేదికతో కూడిన ఆర్థిక ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడ్డాయి మరియు క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వాటిని యాక్సెస్ చేయవచ్చును.

ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్చేంజలు–బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్, వెబ్ లింక్:– https://www.bseindia.com/ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్, వెబ్‌లింక్:– https://www.nseindia.com/లో కూడా అందుబాటులో ఉన్నాయి.

లింక్ : *https://vimta.com/wp-content/uploads/Reg_33-1.pdf*

క్యూఆర్ కోడ్ :

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
**Vimta Labs Limited**
సం/–
హరిత వాసిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN - 00242512

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 03 నవంబర్ 2025


# దళితులను మోసం చేసిన కాంగ్రెస్

## ఎస్సీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

## జూబ్లీహిల్స్‌లో ఓట్లడిగే హక్కు ఆ పార్టీకి లేదు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. వారికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓట్లడిగే హక్కు కాంగ్రెస్ లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దళితనుల అవమానస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను విడుదల చేశారని గుర్తు చేశారు. దళితులను కాంగ్రెస్ ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నది తప్ప వారికిచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ హామీలపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒక్కసారైనా సమీక్ష చేశారా?అని ప్రశ్నించారు. దళితబంధు రూ.12 లక్షలు ఇస్తామన్నారనీ, ఇందిరమ్మ ఇండ్లకు రూ.ఆరు లక్షలు చెల్లిస్తామన్నారని గుర్తు చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లిస్తున్నారని విమర్శించారు. అసైన్డ్ భూములకు హక్కులిస్తామంటూ హామీ ఇచ్చినా అమలు చేయలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో దళిత ఉద్యమాన్ని తెస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.


తెలంగాణ ప్రభుత్వం
GHMC
**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
**షార్ట్ టెండర్ 'ఇ' ప్రొక్యూర్మెంట్ నిట్ నం. 44/ఇఇ/డివిజనం.15/ఎస్‌బిజడ్/ జిహెచ్ఎంసి/2025-26 తేదీ 03-11-2025**

క్ర.సం. 1 నిట్ నం. 44/ఇఇ/డివిజన్-15/ఎస్‌బిజడ్/జిహెచ్ఎంసి/2025-26 తేదీ: 03-11-2025. **పని పేరు:** సివిల్ పనుల సంఖ్య 6. **అంచనా వ్యయం:** 60.00 లక్షలు. **బిడ్ల స్వీకరణ ప్రారంభ తేదీ/ చివరి తేది & సమయం:** డౌన్‌లోడ్ ప్రారంభమయ్యే తేదీ: 03-11-2025 సా॥ 3.00 గం॥లు. డౌన్‌లోడ్ ముగిసే తేదీ: 06-11-2025 సా॥ 3.00 గం॥లు. బిడ్ తెరిచే తేదీ: 06-11-2025 సా॥ 3.15 గం॥లు. అధికారి పేరు & చిరునామా & సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ - డివిజన్-15, జిహెచ్ఎంసి: 7995007437

సం/ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డివిజన్ నం.15, జిహెచ్ఎంసి

DIPR R.O.No.10143-PP/CL/ADVT/1/2025-26, Dt:03.11.2025



తెలంగాణ ప్రభుత్వం
**శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయం రంగారెడ్డి :: జిల్లా**

ఎల్ఆర్.నం.ఇ1/ఎంసిఎస్/114/2025 తేదీ: 01-11-2025

**ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన**

"శంకర్‌పల్లి మున్సిపాలిటీలో 1). సిసి రోడ్లు వేయడం 2). వరదనీటి పారుదల కాలువల నిర్మాణం, 3). మ్యాన్‌హెూల్స్ నిర్వహణ & మరమ్మత్తు, 4). వాటర్ సప్లై పైపులైన్ల నిర్వహణ & మరమ్మత్తు, 5). జెసిబి మరియు డోజర్‌ను ఏర్పాటు చేయడం" కొరకు కమిషనర్ శంకర్‌పల్లి మున్సిపాలిటీ వారు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరుతున్నారు 10-11-2025వ తేదీ సా॥ 4.00 గం॥ల వరకు స్వీకరించబడతాయి మరియు అదే రోజు సా॥04:15 గం॥లకు టెండరర్లు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో కమిషనర్, శంకర్‌పల్లి మున్సిపాలిటీ వారి ద్వారా తెరువబడతాయి.

**టెండర్లు పిలువబడిన షెడ్యూలు క్రింది విధంగా ఉంది.**

1. టెండర్ పత్రం డౌన్‌లోడ్ తేదీ : 01-11-2025 సా॥ 04.00 గం॥లు. 2. ఇ-ప్రొక్యూర్మెంట్‌పై టెండర్ల సమర్పణ: 10-11-2025 సా॥ 04.00 గం॥లు. 3. టెండర్లు తెరవడం: 10-11-2025 సా॥04.15 గం॥లు. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్‌ఫామ్. అనగా https://tendor.telangana.gov.in ను సందర్శించండి లేదా శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సంప్రదించండి. కాంటాక్ట్ నం: 7337323577/733117776

సం/ కమిషనర్
శంకర్‌పల్లి మున్సిపాలిటీ

DIPR R.O.No.10132-PP/CL/ADVT/1/2025-26, Dt:03.11.2025



**ఫామ్-ఎ**
**బహిరంగ ప్రకటన**
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా ( వాలంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్, 2017లోని రెగ్యులేషన్ 14 ప్రకారం)

**జీరో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హెూల్డర్లు శ్రద్ధ వహించడం కోసం**

| | | |
|---|---|---|
| 1. | కార్పొరేట్ వ్యక్తి పేరు | జీరో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ |
| 2. | కార్పొరేట్ వ్యక్తి యొక్క ఇన్‌కార్పొరేషన్ జరిగిన తేది | 19,అక్టోబర్,2022 |
| 3. | కార్పొరేట్ వ్యక్తి వ్యవస్థాపన జరిగిన/ రిజిస్టర్ అయిన అధికారి | రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ |
| 4. | కార్పొరేట్ వ్యక్తి యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబర్ | U72900TG2022FTC167665 |
| 5. | కార్పొరేట్ వ్యక్తి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా మరియు కార్పొరేట్ వ్యక్తి యొక్క ప్రధాన కార్యాలయం (ఒకవేళ) ఉన్నట్లయితే | వివర్స్ ఇండియా మేనేజ్‌మెంట్ ప్రయివేట్ లిమిటెడ్ కెఆర్‌సి, మైండ్‌స్పేస్, సర్వే నెం.64, బిల్డింగ్ నెం.9, 13వ అంతస్తు, సాఫ్ట్‌వేర్ యూనిట్-లే అవుట్, మాధాపూర్,హైదరాబాద్, షేక్‌పేట్, తెలంగాణ, ఇండియా-500081. |
| 6. | కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది | 30, అక్టోబర్,2025 |
| 7. | లిక్విడేటర్ యొక్క పేరు, చిరునామా, ఇ-మెయిల్ అడ్రస్, టెలిఫోన్ నెంబర్ మరియు రిజిస్ట్రేషన్ నెంబర్ | శ్రీ ప్రణవ్ జె.దమానియా **IBBI/IPA-001/IP-P00079/2017-18/10164** **చిరునామా:** 407, సంజార్ ఎన్‌క్లేవ్, మిలాప్ సినిమా ఎదురుగా, ఎస్‌వి రోడ్డు, కందివాలి వెస్ట్, ముంబయి-400067. ఇ-మెయిల్ ఐడి :- pranav@winadvisors.co.in సంప్రదించాల్సిన నెంబర్:- +91 98204 69825 |
| 8. | క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది | **29,నవంబర్,2025** |

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **జీరో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్** యొక్క వాలంటరీ లిక్విడేషన్ **30, అక్టోబర్, 2025** నుంచి ప్రారంభమైనది.
**జీరో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్** యొక్క స్టేక్‌హెూల్డర్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్లెయిమ్స్ కోసం ఆధారాలను **29,నవంబర్, 2025** రోజున లేదా అంతకంటేముందుగా క్రమ సంఖ్య 7లో చూపబడిన లిక్విడేటర్ యొక్క చిరునామాలో సమర్పించాలి.
ఫైనాన్సియల్ క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్‌ల యొక్క ఆధారాలను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే సమర్పించాలి. మిగతా స్టేక్ హెూల్డర్లంతా క్లెయిమ్‌ల యొక్క ఆధారాలను వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపించవచ్చును. తప్పుడు పత్రాలతో క్లెయిమ్స్‌ను పొందాలని భావించేవారికి మరియు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన వారికి జరిమానా విధించబడును.

సం/–
ప్రణవ్ జె. దమానియా
జీరో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ యొక్క విషయంలో లిక్విడేటర్
రిజిస్ట్రేషన్ నెంబర్: IBBI/IPA-001/IP-P00079/2017-18/10164
అసైన్‌మెంట్ యొక్క ఆథరైజేషన్ ("ఎఎఫ్ఎ"): AA1/10164/02/311225/108058
ఎఎఫ్ఎ చెల్లుబాటు : 31,డిసెంబర్,2025

తేది:04-11-2025
ప్రదేశం: ముంబయి


# జూబ్లీహిల్స్‌లో మా అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించలేదు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

జూబ్లీహిల్స్‌లో మా అభ్యర్థిని ఆలస్యంగా ప్రకటించలేదని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలోని 7 ఉప ఎన్నికలకు ఒకేసారి అభ్యర్థిని ప్రకటించామన్నారు. రేవంత్ కోసమో ఇంకెవరి కోసమో ముందుగా ప్రకటించలేమని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ ఆఫీసులో మీడియాతో చిట్‌చాట్ చేశారు. జూబ్లీహిల్స్ లో త్రిముఖ పోరు ఉంటుందని మంత్రి అన్నారు. సర్వేలు బెడ్రూంలో ఉండి చేశారో.. ఎక్కడ ఉండి చేశారో అనేది ఎవరికీ తెలియదన్నారు. రాజకీయ పార్టీల్లో ఎవరికి వారు గెలవాలని కోరుకోవడంలో తప్పులేదని చెప్పారు. సన్నబియ్యంలో కేంద్రం ఇచ్చేవి రూ.42 ఉన్నాయనీ, రాష్ట్రానివి రూ.13 మాత్రమేనని గుర్తు చేశార. మేము గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు కూడా సర్వే చేయలేదనీ, ఈ ఉప ఎన్నికకు కూడా చేయబోమన్నారు. అజారుద్దీన్‌తో ఓట్లు వస్తాయని భావిస్తే టికెట్ ఆయనకే ఇచ్చేవారు కదా అని చెప్పారు. ముస్లింలపై ప్రేమతో ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదనీ, కేవలం ఒక సామాజిక వర్గం ఓట్ల కోసమే ఇచ్చారని విమర్శించారు. ఆయనపై కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని చెప్పారు. మెట్రో ఫేస్ 2కు సంబంధించిన డీపీఆర్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కేంద్రానికి ఇవ్వలేదన్నారు.

# 85 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే

## మెడికల్ పీజీ మేనేజ్‌మెంట్ కోటాపై జీవో జారీ

**నవతెంగాణ బ్యూరో-హైదరాబాద్**

ప్రయివేటు, ఎయిడెడ్, మైనార్టీ మెడికల్ కాలేజీల్లో పీజీ మేనేజ్‌మెంట్ కోటాలో 85 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 200, 201లను విడుదల చేసింది. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జో చోంగ్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.

# విద్యార్థినీలను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి : కేవీపీఎస్ డిమాండ్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

నాగర్ కర్నూల్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థినీలను వేధిస్తూ చిత్రహింసలకు గురి చేస్తున్న ప్రిన్స్‌పాల్‌ను సస్పెండ్ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విషయంపై స్వయంగా విద్యార్థినీలే జాతీయ రహదారిపై ఆందోళన చేశారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కమ్మదనం శివారులో నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యార్థినిలు వందలాదిగా గురుకులం నుండి పాదయాత్రగా వచ్చి షాద్ నగర్ పట్టణంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారని పేర్కొ న్నారు. తక్షణమే ప్రిన్సిపాల్ శైలజను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు 700 ఎకరాల భూసేకరణకు అనుమతి

## జీవో జారీ చేసిన రాష్ట్ర సర్కారు

## ఆదిలాబాద్ అభివృద్ధికి ఇది ముందడుగు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

ఆదిలాబాద్ జిల్లాలో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధి కోసం 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు జీవో నెంబర్ 73ని విడుదల చేసింది. ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాలపై ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ)నివేదిక సానుకూలంగా రావడంతో భూసేకరణ ప్రక్రియను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఆదిలాబాద్ అభివృద్ధికి ఎయిర్‌పోర్టు కీలక ముందడుగు కాబోతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం ఉత్తర తెలంగాణలో వాణిజ్యం, పర్యాటకం, పరిశ్రమలు, అత్యవసర సేవలు వంటి రంగాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమగ్ర రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సమతుల్య ప్రాంతీయ వృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. ఆదిలాబాద్ త్వరలోనే దేశ విమానయాన పటంలో కీలక స్థానం దక్కించుకోబోతుందన్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.


**MEDINOVA DIAGNOSTIC SERVICES LIMITED**
medinova diagnostic services limited – enabling diagnosis. ensuring health – Unit of Vijaya Diagnostic Centre - Hyderabad
CIN: L85110TG1993PLC015481
**Regd. Off.:** H. No. 7-1-58, Unit No. 1 / Flat No. 301, 3rd Floor, Amrutha Business Complex, Ameerpet, Hyderabad 500016, Telangana, **Tel:** +91-9240 222 222,
**Website:** www.medinovaindia.com, **Email:** cs@medinovaindia.com

**30,సెప్టెంబర్, 2025తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం**

ఆడిట్ కమిటి యొక్క ప్రతిపాదనల ఆధారంగా మరియు మెడినోవా డయాగ్నస్టిక్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క సమ్మతిగా 03,నవంబర్, 2025 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో 30,సెప్టెంబర్, 2025తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆమోదించబడినవి.
పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలతో పాటుగా పరిమితి సమీక్షతో పాటుగా నివేదికను కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.medinovaindia.com/investors.php వద్ద పొందవచ్చును మరియు దీన్ని పొందేందుకు వీలుగా దిగువ పేర్కొన్న క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను యాక్సిస్ చేయాల్సిందిగా కోరడమైనది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
**Medinova Diagnostic Services Limited**
సం/–
శ్రీ సునీల్ చంద్ర కొండపల్లి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01409332

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04-11-2025



**VINTAGE COFFEE AND BEVERAGES LIMITED**
CIN: L15100TG1980PLC161210
Regd. Office: 202, Oxford Plaza, 9-1-129/1, SD Road, Secunderabad, Secunderabad, Telangana, 500003
Web: https://vcbl.coffee/ Email id: cs@vintagecoffee.in

**30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు**

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 03.11.2025 సోమవారం జరిగిన తమ సమావేశంలో 30.09. 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలను ఆమోదించినారు. సెబి(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మరియు బిఎస్ఇ లిమిటెడ్‌కు దాఖలు చేయబడిన పరిమిత సమీక్షా నివేదికతో కూడిన ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్, కంపెనీ వెబ్ పేజ్(https://vcbl.coffee/fr-pdf-2025-26/)లో అందుబాటులో ఉన్నాయి. క్రింద ఇవ్వబడిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా వాటిని యాక్సెస్ చేయవచ్చును.

For Vintage Coffee and Beverages Limited
సం/
బాలకృష్ణ తాటి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02181095

ప్రదేశం: సికింద్రాబాద్
తేదీ: 03.11.2025



**ARUNJYOTI BIO VENTURES LIMITED**
CIN: L01400TG1986PLC062463
Corp Off: 604B, Jain Sadhguru Image Garden Park, Madhapur, Hyderabad-500082
Web: https://abvl.co.in/index.html email id:cenport@gmail.com

**30 సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలు**

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 03.11.2025 సోమవారం జరిగిన తమ సమావేశంలో 30.09. 2025తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాలను ఆమోదించినారు. సెబి(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌కు దాఖలు చేయబడిన పరిమిత సమీక్షా నివేదికతో కూడిన ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com), కంపెనీ వెబ్ పేజ్(https://abvl.co.in/financial_results.html)లో అందుబాటులో ఉన్నాయి. క్రింద ఇవ్వబడిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా వాటిని యాక్సెస్ చేయవచ్చును.

For **ARUNJYOTI BIO VENTURES LIMITED**
సం/–
పబ్బతి బాదరి నారాయణ మూర్తి
పూర్తి కాలం డైరెక్టర్
(DIN:01445523)

ప్రదేశం: హైదరాబద్
తేదీ: 03.11.2025



**కార్మిక రాజ్య బీమా సంస్థ**
(కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
क.रा.बी.नि. ESIC
ప్రాంతీయ కార్యాలయం, 5-9-23, హిల్‌ఫోర్ట్ రోడ్, ఆదర్శనగర్, హైదరాబాద్, తెలంగాణ - 500063
ఫోన్ నెం. 040-23232356 / 57/58, ఇమెయిల్ ఐడి : rd-ts@esic.nic.in/ bigcell.ts@esic.nic.in
सत्यमेव जयते

52.W/17/19/2/ARM(C)-RCP/2025-PMD(0-336) తేది:21/10/2025

**ఈ-టెండర్లను ఆహ్వానిస్తూ ప్రకటన**

రీజినల్ డైరెక్టర్, ఇఎస్ఐ కార్పొరేషన్, హైదరాబాద్ వారు 2025-26లో క్రింది పనుల కొరకు జాబితా చేయబడిన మరియు సంబంధిత నిట్ పత్రంలో నిర్దేశించిన విధంగా తగిన తరగతి మరియు కేటగిరీతో అర్హత కలిగిన కాంట్రాక్టర్ల నుండి సిపిపి పోర్టల్ ద్వారా ఇ-టెండరింగ్ పద్ధతి ద్వారా టూ బిడ్ సిస్టమ్‌లో ఆన్‌లైన్ పర్సెంటేజ్ రేట్ బిడ్లను కోరుతున్నారు.

| క్ర. సం. | పని పేరు & ప్రదేశము | బిడ్ల సమర్పణకు చివరి తేదీ |
|---|---|---|
| 1. | 2025-26లో ఇఎస్ఐఎస్ హాస్పటల్ ఆర్‌సి పురం సివిల్ పనులు వార్షిక మరమ్మత్తులు మరియు నిర్వహణ (ఎఆర్ఎం). **ఇ-టెండర్ ఐడి నం. 2025_ఇఎస్ఐసి_882200_1. టెండర్ విలువ: రూ. 89,06,866.00** | **10-11-2025 ఉ॥ 11.00 గం॥లు** |
| 2. | 2025-26లో ఇఎస్ఐఎస్ హాస్పటల్ వరంగల్ & డిసిబిఓ ఖమ్మం సివిల్ పనులు వార్షిక మరమ్మత్తులు మరియు నిర్వహణ (ఎఆర్ఎం). **ఇ-టెండర్ ఐడి నం. 2025_ఇఎస్ఐసి_882207_1. టెండర్ విలువ: రూ. 89,52,205.00** | **10-11-2025 ఉ॥ 11.00 గం॥లు** |
| 3. | 2025-26లో ఇఎస్ఐఎస్ డయాగ్నోస్టిక్ సెంటర్, నిజామాబాద్ సివిల్ పనులు వార్షిక మరమ్మత్తులు మరియు నిర్వహణ (ఎఆర్ఎం). **ఇ-టెండర్ ఐడి నం. 2025_ఇఎస్ఐసి_882218_1. టెండర్ విలువ: రూ. 67,52,641.00** | **10-11-2025 ఉ॥ 11.00 గం॥లు** |
| 4. | 2025-26లో ఇఎస్ఐఎస్ హాస్పటల్ సిర్పూర్ కాగజ్‌నగర్ మరియు ఇఎస్ఐసి డిసిబిఓ రామగుండం సివిల్ పనులు వార్షిక మరమ్మత్తులు మరియు నిర్వహణ (ఎఆర్ఎం). **ఇ-టెండర్ ఐడి నం. 2025_ఇఎస్ఐసి_882224_1. టెండర్ విలువ: రూ. 84,50,003.00** | **10-11-2025 ఉ॥ 11.00 గం॥లు** |

బిడ్ ఫారాలు మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ www.esic.nic.in/tenders & http://eprocure.gov.in/eprocure/app నుండి పొందగలరు.

సం/- రీజినల్ డైరెక్టర్